క్లుప్తంగా

ఎంపీడీవోపై ఫిర్యాదు



జక్రాన్‌పల్లి: ధర్పల్లి మండలంలో ఓ గిరిజన మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన ఎంపీడీవో నటరాజ్‌ను సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు రామవత్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో వారు సోమవారం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఈమేరకు యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 13న విద్యాశాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. నాయకులు కృష్ణ, కొండగంగాధర్, సురేందర్ రెడ్డి, నాగమని, భూలక్ష్మి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు యూటీఎఫ్ మద్దతు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పాత కలెక్టరెట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సోమవారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మద్దతు ప్రకటించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు సత్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కార్యదర్శి సాయన్న పాల్గొన్నారు.

బదిలీల కోసం ఉపాధ్యాయుల వినియోగం అక్రమం

నిజామాబాద్‌అర్బన్: బదిలీలు పదోన్నతుల సందర్భంగా ఉపాధ్యాయులను విద్యాశాఖ వినియోగించుకోవడం అక్రమమని డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు శంతన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులను కేవలం సాధారణ ఎన్నికలకు, జనాభా గణనకు మాత్రమే వినియోగించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బోధనేతర సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని డిమాండ్ చేశారు.

అనుమతి లేని బడులపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ అనుమతి లేకుండా కొనసాగుతున్న శ్రీసాయి పాఠశాలలను సీజ్ చేయాలని సోమవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామవత్‌లాల్‌సింగ్ డిమాండ్ చేశాడు. ఈమేరకు ఆయన డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు అజయ్, సుభాష్, భాస్కర్ పాల్గొన్నారు

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

సుభాష్‌నగర్: నకిలీ సోయా విత్తనాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల పరిహారమిచ్చి ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో ఆయన వినతిపత్రం అందజేశారు. నాయకులు దేవరాం, బాబన్న, ఆకుల గంగారాం, రైతులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం అంకాపూర్‌లో బీజేపీ నియోజకవర్గ నాయకుడు పైడి రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్రీనివాస్, అఖిలేష్, శివలాల్‌లు పాల్గొన్నారు.

తెగిన రోడ్లు.. పారిన అలుగులు



సిరికొండ విద్యుత్ ఉపకేంద్రంలో చేరిన వరద నీరు



అలుగు పారుతున్న న్యావనంది ఊర చెరువు



ఉధృతంగా పారుతున్న మంచిప్ప చెరువు అలుగు



దమన్నపేట్ వద్ద కొట్టుకుపోయిన రోడ్డు

సిరికొండ/ధర్పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/ఇందల్వాయి(డిచ్‌పల్లి)/మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గత రెండురోజులుగా వర్షం ఏకధాటిగా కురుస్తోంది. నెల రోజుల నుంచి వర్షాలు ముఖం చాటేయడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఈక్రమంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, ఒర్రెలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు పూర్తిగా నిండిపోయి అలుగులు పారుతున్నాయి. పొలాలు, ఆరు తడి పంటలు నీట మునిగాయి. గడ్కోల్ వద్ద కప్పలవాగు, సిరికొండ–భీంగల్ మార్గంలో దొండ్ల వాగు వంతెన పైనుంచి పొంగుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ధర్పల్లి మండలంలో వాడీ గ్రామం వద్ద వాగు లోలెవెల్ వంతెన పైనుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గూపన్‌పల్లి వాగు సమీపంలో నివసిస్తున్న వారిని, పాంగ్రా గ్రామంలో నివాసం ఉంటున్న పలువురిని మున్సిపల్ అధికారులు పునరావాస కేంద్రానికి తరలించారు. మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు చెరువులు, వాగులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తహసీల్దార్ అనురుద్ ఆదేశాలు జారీచేశారు. నగరంలోని పూలాంగ్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గంగాస్థాన్ ఫేస్–2లో గుడిసెలో నివాసంటున్నవారిని గూపన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. ఇందల్వా యి మండలంలో 14.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 15.7 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మంచిప్ప నుంచి అమ్రాబాద్, బైరాపూర్ వెళ్లే రహదారిపై వాగులు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.



సిరికొండ బైపాస్ కాలనీలో వరద నీరు



వంతెన పైనుంచి పారుతున్న కప్పలవాగు









పడకల్ చెరువు అలుగుపై నుంచి ప్రవహిస్తున్న నీరు.. నగరంలో ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న అధికారులు.. అమ్రాబాద్ వెళ్లే రోడ్డుపై రాకపోకలు నిలిపివేస్తున్న ఎస్సై రాము.. వంతెన పైనుంచి ప్రవహిస్తున్న లింగాపూర్ వాగు

కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి





మాట్లాడుతున్న బీఎం నాగరాజు.. నాగరాజును సన్మానిస్తున్న గోర్త రాజేందర్, మహేష్ కుమార్ గౌడ్

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి బీఎం నాగరాజు తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం ఆయన నిజామాబాద్ పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఈ నెల 12, 13, 14 తేదీలలో నియోజకవర్గ స్థాయి సమావేశాలు ఏర్పాటుచేస్తామన్నారు. అలాగే రూరల్ అభ్యర్థులతోనూ ఆయన సమావేశమై మాట్లాడారు. టికెట్ ఎవరికి వచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. బీఎం నాగరాజును సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్ పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రూరల్ ఇన్‌చార్జి భూపతి రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆరికెల నర్సారెడ్డి, అన్వేష్ రెడ్డి, కేశవేణు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని మారుతి వరుణ్ నెక్సా షోరూంలో సోమవారం 70మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కంపెనీ ఆధ్వర్యంలో డీఈవో దుర్గాప్రసాద్, షోరూం మేనేజర్ మధు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ సన్మానం చేశారు. డీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా అంబర్‌సింగ్



అంబర్‌సింగ్

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ విధులు నిర్వర్తిస్తున్న డా.ఎన్.అంబర్‌సింగ్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారం వరించింది. ఆయన స్వగ్రామం మోపాల్ మండలం ముదక్‌పల్లి గ్రామం. 2011లో ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం అయ్యారు. అంబర్‌సింగ్‌కు అవార్డు రావడంతో కళాశాల వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

సొంత ఖర్చుతో ఆన్‌లైన్‌లో విద్యాబోధన



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆన్‌లైన్‌లో విద్యాబోధనను అందించడానికి నవీపేట మండలం అబ్బాపూర్‌తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ అబ్దుల్ కృషి చేస్తున్నాడు. ఇందుకు ఎడిటింగ్ కోర్సు ఆన్‌లైన్‌లో నేర్చుకొని, పిల్లల కోసం యూట్యూబ్‌లో వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నాడు. పిల్లలు కనీస స్థాయి నుంచి అవగాహన చేసుకునేలా ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, గణితం ఆంగ్లం పాఠాలను యూట్యూబ్‌లో 180కు పైగా వీడియోలు అప్లోడ్ చేశాడు. కరోనా విజృంభించిన సమయంలో విద్యార్థులు పాఠాలు నష్టపోకుండా యూట్యూబ్లో వీడియోలు చేసి వాటిని విద్యార్థులకు అందించారు.

పద్మశాలీలకు అండగా ఉంటా



పట్టణ అధ్యక్షుడికి చెక్కు అందజేస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: నగరంలోని పద్మశాలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని మార్కండేయ మందిరంలో సోమవారం నిర్వహించిన పద్మశాలీల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా మార్కండేయ ఆలయ నిర్మాణానికి, సంఘ అభివృద్ధికి రూ.11,11,111లను ప్రకటించానని, తక్షణమే రూ.5లక్షల చెక్కును సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీల ప్రతి కష్టంలో పాలు పంచుకుంటానని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు గుజ్జేటి వెంకట నర్సయ్య, నాయకులు గజం ఎల్లప్ప, యాదగిరి, గంట్యాల వెంకట నర్సయ్య, కైరం కొండ విఠల్, దాసరి గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

6, 7 తేదీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్మూర్‌రోడ్డు శ్రీ కృష్ణ మందిరంలో ఈ నెల 6, 7 తేదీలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా స్వామివారికి షోడశోపచార పూజ, ఉయ్యాలసేవా, భజనలు, సంకీర్తనలు, చిన్నారులతో నత్యాలు, మహాహరతి నిర్వహిస్తామని తెలిపారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	56,340	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	గాజరుగడ్డ	25	50
బెండకాయ	10	20	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	10	20	దోసకాయ	20	40
దొండకాయ	12	20	ఆలుగడ్డ	16	30
జిర్నెసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	30	50	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఖుషి(తెలుగు)- 1.25,4.30,7.40; బెదురులంక-2012(తెలుగు)- 10.40
- స్క్రీన్-2 ఖుషి(తెలుగు)- 10.45,10.20; బెదురులంక-2012(తెలుగు)- 1.50; బాయ్స్ హాస్టల్(తెలుగు)- 7.30
- స్క్రీన్-3 జైలర్(తెలుగు)-1.20,7.30,10.40; బెదురులంక-2012(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 ఖుషి(తెలుగు)- 12.00,3.25,6.50, 10.15
- స్క్రీన్-2 గదర్-2(హిందీ)- 11.00,2.30; ఖుషి(తెలుగు)- 6.05,9.30
- స్క్రీన్-3 జైలర్(తెలుగు)-10.35,7.00; ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 2.00; ది టీనేజ్‌మాట్-2డీ(ఇంగ్లీష్)-4.35; బెదురులంక-2012(తెలుగు)- 10.25
- స్క్రీన్-4 బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.30; లవ్ ఆల్(తెలుగు)-4.35; డ్రీమ్ గర్ల్-2 (హిందీ) - 7.30; గదర్-2 (హిందీ) - 10.30

- దేవి: ఖుషి
- నటరాజ్: బెదురులంక (తెలుగు)
- లలితామహల్: గుడుంబా శంకర్(తెలుగు)
- విజయ్: జైలర్(తెలుగు)

నూతన కార్యవర్గం ఎన్నిక..

బహుజన టీచర్స్ అసోసియేషన్..



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో సోమవారం బహుజన టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంతోష్, నాయక్, జిల్లా అధ్యక్షుడిగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా స్వామినాయక్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా ప్రకాష్ పవార్, శంకర్, జిల్లా కార్యదర్శులుగా గోపాల్, గంగాధర్, అమర్ సింగ్ ఎన్నికయ్యారు.

బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్..

ఖలీల్‌వాడి: నగరంలో సోమవారం నిజామాబాద్ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మల్యాల గోవర్ధన్, అధ్యక్షుడిగా షేక్ ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శిగా ధ్యారంగుల కృష్ణ, కోశాధికారిగా నల్వాల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా మునీర్ అహ్మద్, భాస్కర్, అఖిల్, సహాయ కార్యదర్శులుగా మునావర్, సునీత, గురుస్వామి, కమిటీ సభ్యులుగా రిజ్వాన్, శోభ, మునావర్, నిజాముద్దీన్, తిమ్మయ్య తదితరులు ఎన్నికయ్యారు.



ప్రధాన కార్యదర్శి ధ్యారంగుల కృష్ణ

కుమార్‌గల్లీ మున్నూరు కాపు సంఘం..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మెట్టు కుమార్ గల్లీ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నిశితరాజు, అధ్యక్షుడిగా బంటు బలరాం, ఉపాధ్యక్షులుగా దువ్వవెంకట్, గోపు అఖిల్, ప్రధానకార్యదర్శిగా బంటు ప్రవీణ్(పండు), కోశాధికారి ఆకుల చిన్న రాజేశ్వర్, కార్యదర్శులుగా నుగురి ప్రశాంత్, ఆకుల మధు, బంటురాము, గోపురాజు, జిలకర లక్ష్మణ్, గోపు శేఖర్ ఎన్నికయ్యారు.

స్వర్ణకారులను ఆదుకోవాలి

నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వం తమను ఆదుకోవాలని స్వర్ణకారులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చౌక్‌లో దీక్షలు చేపట్టారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేద స్వర్ణకారులకు ఆర్థికసాయం, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందించాలని కోరారు. నాయకులు శ్రీనివాసాచారి, కట్కం ప్రభుచారి, అశోక్‌చారి, సుధాకర్‌చారి, లక్ష్మణచారి, సదానందచారి పాల్గొన్నారు

సంక్షిప్తం

నిరుపేద కుటుంబానికి చేయూత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఓ పేద కుటుంబానికి శ్రీ లక్ష్మీచేయూత సేవా సమితి సభ్యులు సోమవారం రూ.15,100, దాతల సహాయంతో నిరుపేద పెళ్లిజంటకు బట్టలు, పుస్తె, మట్టెలు, బియ్యం, మంచినూనెను అందజేశారు. వంగల రమణ చారి, భూషణ్‌చారి, లక్ష్మన్, శ్రీనివాస్, శ్యామ్‌కుమార్, శ్రీనివాస్, రాంచందర్ పాల్గొన్నారు.


ఆరోగ్య సిబ్బంది దీక్షకు మద్దతు

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలో వైద్య, ఆరోగ్యశాఖ తాత్కాలిక సిబ్బంది చేపట్టిన దీక్షకు మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ సోమవారం మద్దతు తెలిపారు. సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, ఇతర సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనాథలకు అన్నదానం

నిజామాబాద్‌నాగారం: నగరంలో సోమవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథలకు అన్నదానం వర్షంలోనూ కొనసాగించారు. ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి రోగులకు, వారి సహాయకులకు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, తదితరులు ఉన్నారు.

పోషకాహారంపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కంఠేశ్వర్–3 అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్‌వైజర్ నందిని పిల్లలకు పౌష్టికాహారం ఏవిధంగా ఇవ్వాలో వివరించారు. టీచర్ అనిత, పిల్లలు ఉన్నారు.

రైల్వేగేట్‌ను తెరిపించండి

ఖలీల్‌వాడి: నగరంలోని గంజ్ ఏరియా వద్దనున్న రైల్వేగేట్‌ను వెంటనే తెరవాలని సీపీఐ అర్బన్ కార్యదర్శి ఓమయ్య పేర్కొన్నారు. రైల్వేగేట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న వారికి సోమవారం ఆయన మద్దతు తెలిపారు. నాయకులు కోనేరు సాయికుమార్, తదితరులు ఉన్నారు.

మాయవార్ రాజేశ్వర్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య క్యాట్కోకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనా మాయవార్ రాజేశ్వర్‌ను మంచాల శంకరయ్య ట్రస్ట్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త మంచాల జ్ఞానేందర్ తన కార్యాలయంలో సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

7వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన

నిజామాబాద్ అర్బన్ : పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఎంసెట్ బైపీసీ విభాగం విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్లాట్ బుక్ చేసుకున్న 400 మంది విద్యార్థులకు కౌన్సెలింగ్ చేసి, సర్టిఫికెట్లు పరిశీలన నిర్వహించారు. ఈనెల 7వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన నిర్వహిస్తామని, అనంతరం విద్యార్థులు కళాశాలలను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.